చాకలి ఐలమ్మ ఆశయసాధనకు కృషి చేయాలి

పలు చోట్ల ఐలమ్మ విగ్రహం, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నేతలు

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు

చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆమె విగ్రహానికి గురువారం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదే విధంగా వివిధ సంఘాల నాయకులు ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్, చెన్నయ్య, బస్వం, ఇబ్రహీం, శ్రీనివాస్, ముబారక్, రవి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయం

చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆమె విగ్రహానికి గురువారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్‌రాజు, కో-ఆప్షన్ సభ్యుడు కిశోర్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ నాయకులు నారాయణ, శ్రీనివాస్, శంకర్, యుగేందర్, లక్ష్మీనర్సింహారెడ్డి, దేవేందర్, శేఖర్, పాండురంగారెడ్డి, రవి యాదవ్, సుధీర్, శ్రీనివాస్, ఉమాదేవి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్‌లు టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్లు వెంకటేశ్, కృష్ణ, మహేశ్, గని, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, శ్రీనివాస్, రజక సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, కృష్ణారెడ్డి, రాజేశ్, రవి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో

ఇబ్రహీంపట్నం : చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్‌పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బుగ్గరాములు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, రజకసంఘం రాష్ట్ర నాయకులు మైలారం విజయ్‌కుమార్, ముదిగొండ అజయ్ పేర్కొన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం ఇబ్రహీంపట్నంలోని ఆమె విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం నాయకులు రవీందర్, గణేశ్, గోపాల్, ఆంజనేయులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ, కమిషనర్ రవీంద్రసాగర్‌తో పాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ స్రవంతి

కడ్తాల్ : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు రవీందర్‌రెడ్డి, మహేశ్, నర్సింహ, బాలరాజు, కరుణాకార్, యాదగిరి, రాజేశ్, వెంకటేశ్, కృష్ణయ్య, శేఖర్, వేణు, సాయిప్రభు, శ్రీరాములు, శ్రీశైలం సురేశ్, గణేశ్, సుమన్ రాజు, బాబులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో రజక సంఘం గ్రామాధ్యక్షుడు శంకరయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, రజక సంఘం ఉపాధ్యక్షుడు పాండు, మాజీ సర్పంచ్‌లు విఠలయ్య, మహేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాలకృష్ణ, లింగం, రాములు, యాదయ్య, మహిళలు పాల్గొన్నారు.

మంచాలలో..

మంచాల : మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి మండల రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శ్రీరాములు, అజయ్, మల్లేశ్, వెంకటేశ్, వెంకటేశ్, రాములు, మారయ్య, వడ్లకొండ మారయ్య, రవి పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. తారామతిపేట గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, చేగూరి వెంకటేశ్, నర్సింహ, పెంటయ్య, బాలయ్య, కృష్ణ, మల్లేశ్, ముత్యాలు, సత్తయ్య, రాములు, అంజయ్య, విక్రమ్, బాబు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా షాబాద్, చందనవెల్లి, తాళ్లపల్లి, శంకర్‌పల్లి మండల పరిధి ప్రొద్దటూరులో చాకలి ఐలమ్మ చిత్రపటాలు, విగ్రహాలను పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. రజక సంఘం జిల్లా జేసీ అధ్యక్షుడు చంద్రయ్య, ఉమ్మడి రంగారెడ్డి ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 26 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, నాయకులు వసంతం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై ఆగ్రహం

మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమానికి తహసీల్దార్ హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే యాదయ్య తహసీల్దార్ ఎండీ అన్వర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పనిచేయడానికి వచ్చిన మీరు గైర్హాజరు అవ్వడానికి కారణమేంటని ప్రశ్నించారు. తనకు రిజిస్ట్రేషన్లు ఉన్నందున రాలేదని తహసీల్దార్ జవాబిచ్చారు. మండలంలో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కాలేదని, అక్రమ నిర్మాణలపై తనకు పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే అన్నారు. పోతుగల్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎర్రమట్టిని ఎంత తరలించారో తెలుపాలని ఆదేశించారు.

మీరాపూర్ దర్గాలో పూజలు

షాబాద్ మండల పరిధిలోని మీరాపూర్ దర్గాలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇజామా సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన్నారు.

ఘన సన్మానం

ఆమనగల్లు, సెప్టెంబర్26: మండల విద్యాధికారిగా ఇటీవల నియమితులైన పాండును గురువారం పీఆర్‌టీయూ ఆమనగల్లు మండల శాఖ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం ఆవరణలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు మల్లేశ్వర్, జనరల్ సెక్రటరీ మాధవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు భాస్కర్‌రావు, మహిళా ఉపాధ్యక్షురాలు మమత, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాల్లోని విద్యార్థులకు జోనల్‌స్థాయి అండర్-17 బాలబాలికలు, అండర్ -14బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, బాలీబాల్ క్రీడా పోటీలను గురువారం ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జోనల్ సెక్రటరీ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో గురుకుల విద్యాపీఠం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, పీఈటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఈటీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నంజోనల్ సెక్రటరీలు, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

కడ్తాల్, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై తలకొండపల్లి చౌరస్తాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కాలువ పైకప్పు దెబ్బతిన్నాయి. సమస్యను స్థానిక నేతలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ నాలుగు రోజుల క్రితం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రధాన రహదారిపై పడిన గోతులను పరిశీలించి, రహదారికి మరమ్మతు పనులను చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు గురువారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బిచ్చానాయక్‌తో కలిసి ఎన్‌హెచ్ఏఐ అధికారులు రహదారిపై గోతులు పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. నాలుగు, ఐదు రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు. వీరి వెంట మార్కెట్ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు మల్లేశ్‌గౌడ్, రాజేశ్, అశోక్, శ్రీకాంత్, భానుకిరణ్ ఉన్నారు.

బీసీల హామీలను నెరవేర్చాలి

మాడ్గుల, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సమగ్ర కుల గణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 28న కల్వకుర్తి పట్టణంలో జరిగే బీసీల మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గురువారం మాడ్గుల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ లాలయ్యగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నిరంజన్, తెలంగాణ బ్లాక్ వాయిస్ వ్యవస్థాపకుడు శ్రీధర్ గోవింద్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గణేశ్, అనిల్, బక్కయ్యయాదవ్, వరుణ్, బాధ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అందజేయాలి

ఆమనగల్లు : కార్మికులకు కనీస వేతనం అందజేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాట్యూటి అమలు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఈ నెల 30న హైదరాబాద్‌లోని లేబర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ కవిత పాల్గొన్నారు.

పీఏసీఎస్ గోదాం నిర్మాణానికి భూమిని కేటాయించాలి

ఎమ్మెల్యే నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ డైరెక్టర్లు, నాయకులు

కడ్తాల్, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న నిర్మాణాలకు భూమిని కేటాయించాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను, పీఏసీఎస్ పాలక వర్గం సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాథమిక సహకార కేంద్రానికి కడ్తాల్ పట్టణ సమీపంలో 1.20 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా పీఏసీఎస్‌కు భూమి కేటాయింపులో జాప్యం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రొసీడింగ్ దశలో ఉన్న భూ కేటాయింపును ముందుకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఆమనగల్లు పట్టణంలో పీఏసీఎస్‌కు 500 గజాల స్థలం కేటాయించాలని, అక్టోబర్ నెలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్‌తో ఫోన్లో మాట్లాడి, పీఏసీఎస్‌కు సేకరించిన భూమికి సర్వే చేసి పూర్తి నివేదికను తనకు అందించాలని ఆదేశించినట్లు వెంకటేశ్ తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు వీరయ్య, వెంకట్‌యాదవ్, వెంకటేశ్, రమేశ్, సీఈవో దేవేందర్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ, బిచ్చానాయక్, నాయకులు వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, భీష్మాచారి, సిబ్బంది పద్మాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 26 : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ సూచించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని సివిల్ కోర్టు ఆవరణలో కొనసాగుతున్న లోక్ అదాలత్‌ను పరిశీలించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశ్, పోలీసులు సిబ్బంది కవిత పాల్గొన్నారు.

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

కార్యదర్శుల నిరసన

మంచాల, సెప్టెంబర్ 26: నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం మంచాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఐక్యతతో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే సస్పెన్షన్ నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగప్ప, వెంకటేశ్, ఫర్వాన్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ ఇన్‌చార్జి విద్యాధికారిగా లక్ష్మణ్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 26 : షాబాద్ మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా మండల పరిధిలోని సర్దార్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌ను నియమితులయ్యారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్‌చార్జి ఎంఈవో శంకర్ రాథోడ్ రాజేంద్రనగర్ మండలానికి బదిలీ అయ్యారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 26: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఉద్యోగులకు కనీస వేతానాన్ని రూ.26 వేలకు పెంచాలని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ కవిత పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని ఇంద్రారెడ్డి సర్కిల్ వద్ద విద్యార్థుల మానవహారం

తుర్కయాంజాల్‌లో ప్లాస్టిక్ వినియోగించకూడదని ప్రచార పత్రాన్ని విడుదల చేస్తున్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 26 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఫరూఖ్‌నగర్ మండలంలోని విఠ్యల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు స్వచ్ఛత, పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మానవహారం చేయించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలి

తుర్కయాంజాల్ : స్వచ్ఛతా హీ సేవాలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ వార్డు కార్యాలయంలో ప్లాస్టిక్‌ను నిషేధించి స్టీల్ పాత్రలను వినియోగించాలని సూచిస్తూ ప్రచార పత్రాన్ని కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి స్టీల్ పాత్రలు, క్యాన్లు, టిఫిన్ బాక్స్‌లను వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని ఇంద్రారెడ్డి సర్కిల్ వద్ద, రెండో వార్డులోని గణేశ్‌నగర్‌లో గురువారం తడి, పొడి చెత్త సేకరణపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ అనంతయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో..

షాబాద్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలుపు మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్కేనగర్‌లో శ్రమదానం

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 26: మున్సిపాలిటీ, భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ బండ్లగూడ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. తడి, పొడిచెత్త, హానికర చెత్తను వేరుచేసి వాహనాల్లో తరలించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కౌన్సిలర్లు గీతా వేణుగోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అర్చనా దామోదర్, మండల కోటేశ్వర్‌రావు, రమావత్ పరశురాంనాయక్, కమిషనర్ ఎస్.రవీందర్‌రెడ్డి, భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మాథ్యూ జోసెఫ్, మల్లేశ్ గంజీ, జియాలజిస్ట్, ప్రజా సంబంధాల అధికారి ఆర్.శ్రీనివాస్, తట్టిఅన్నారం, ఆర్కేనగర్ వాసులు పాల్గొన్నారు.

ఫ్యాషన్ డిజైనింగ్‌తో ఉపాధి అవకాశాలు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 26: ఫ్యాషన్ డిజన్‌లో మెలకువలు పొందిన వారికి ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ ఉపాధ్యాయుడు కృష్ణ తెలిపారు. ఒకేషనల్ కోర్సులో భాగంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ఇంటర్ విద్యార్థులకు సన్ సిటీలోని ఎన్‌సీఎఫ్‌టీ ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ సంబంధించిన మెలకువలను శిక్షణ ఉపాధ్యాయుడు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయురాలు నర్సింగమ్మ, ఇన్‌చార్జి ఉపాధ్యాయులు వినోద్, ఉపాధ్యాయులు శ